విశాలాంధ్ర
గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

మిషన్ మోడ్‌లో జగనన్న సురక్ష అమలు

-జిల్లాలో నెల రోజుల వ్యవధిలో 2,68,326 సేవా విజ్ఞప్తుల పరిష్కారం
-జగనన్న సురక్ష శిబిరాల్లో ఉచితంగా సర్టిఫికెట్లు, సేవల అందజేత
-కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా

విశాలాంధ్ర - కాకినాడ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా కాకినాడ జిల్లాలో మిషన్ మోడ్‌లో 2,68,326 సేవా విజ్ఞప్తులను పరిష్కరించినట్లు కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ స్పందనహాల్‌లో జగనన్న సురక్ష కార్యక్రమంపై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కలెక్టర్ కృతికా శుక్లా, డీఆర్‌వో కె శ్రీధర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జూన్ 23వ తేదీన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని..ఇది జులై 31 వరకు కొనసాగినట్లు తెలిపారు. నూటికి నూరు శాతం సంతృప్తి స్థాయిలో పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందించడంతో పాటు ప్రజలకు అవసరం మేరకు 11 రకాల సర్టిఫికెట్లను ఉచితంగా అందించేందుకు ఈ కార్యక్రమాన్ని అమలుచేసినట్లు వివరించారు. జిల్లాలోని 620 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి..సేవలు అవసరమైన వారిని గుర్తించారని..టోకెన్ల జారీ అనంతరం సర్వీస్ రిక్వెస్టులను సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయించినట్లు తెలిపారు. ప్రజల సమస్య పరిష్కారానికి, వివిధ రకాల సర్టిఫికెట్లను అందించేందుకు అవసరమైన డాక్యుమెంట్లు తీసుకొని దగ్గర ఉండి మరి దరఖాస్తులను నింపినట్లు వివరించారు. జులై 1వ తేదీ నుంచి మండల స్థాయి అధికారులైన తహసీల్దారు, ఈవోపీఆర్‌డీ ఒక ఒక టీమ్‌గా..ఎంపీడీవో, డిప్యూటీ తహసిల్దార్ మరో టీమ్‌గా ఏర్పడి ప్రతి సచివాలయం పరిధిలో పూర్తిగా ఒకరోజు ఉండేలా జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించి..సర్టిఫికెట్లను, సేవలు అందించినట్లు కలెక్టర్ తెలిపారు.

సంచార ఆవులతో ప్రమాదం

విశాలాంధ్ర - కరప : ఆవులు అతి వేగంతో వెళ్లి రోడ్డు ప్రమాదాలకు గురై మృతి చెందిన సంఘటనలు ప్రతిరోజు చూస్తూనే ఉన్నాం. ఈ మధ్యకాలంలో రోడ్లపై సంచరిస్తూ రోడ్డు మధ్యనే పడుకుని అకస్మాత్తుగా పైకి లేచి పరుగులు తీసి ప్రమాదాలకు నిలయంగా మారుతున్న సంచార ఆవులు వలన ప్రయాణం చేయాలంటేనే గుండె గుబేలుమంటోంది. ఇటీవల కరప మండలంలో నడకుదురు మెయిన్ రోడ్ పై ఆవులు పరిగెత్తుకుని అడ్డు రావడంతో ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన మరవకముందే కరప మెయిన్ రోడ్‌లో ఆదివారం మరో యువకుడు ఆవు అడ్డు రావడంతో మృతి చెందాడు. ఇన్ని జరుగుతున్నా ప్రభుత్వ అధికారులు ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. పశువుల యజమానులపై చర్యలు తీసుకుని మృతుల, బాధిత కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలని పలువురు కోరుతున్నారు. ఆవులను రోడ్డుపై వదులుతున్న యజమానులపై సుమోటోగా కేసు పెట్టేందుకు న్యాయస్థానాలకు వెళ్తామని పలువురు చెప్తున్నారు. ఇప్పటికైనా రోడ్డు ప్రమాదాలను నివారించవలసిన పోలీసులు సంచార జీవుల పట్ల ప్రజలను అప్రమత్తం చేసి ప్రమాదాలను నివారించాలని పలువురు కోరుతున్నారు.

చాగల్లు సబ్ స్టేషన్ వద్ద రైతుల ధర్నా

విశాలాంధ్ర - చాగల్లు : చాగల్లు, నెల టూరు గ్రామాల రైతులకు విద్యుత్ సరఫరా ఇవ్వడం లేదని, సుమారు పది రోజుల నుండి బ్రేక్ డౌన్ పేరుతో విద్యుత్ ఇవ్వటం లేదని, నెలటూరు ఫీడర్ లోని రైతులు చాలా ఇబ్బంది ఇబ్బందులు పడుతున్నారని, చాగల్లు సబ్‌స్టేషన్ వద్ద చాగల్లు నెలటూరు గ్రామాల రైతులు మంగళవారం ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కన్వీనర్ గారపాటి వెంకట సుబ్బారావు, మండల నాయకులు కంకటాల బుద్ధుడు, రైతులు కొటారు నాగేశ్వరరావు, కోడూరి రామకృష్ణ, నిడదవోలు వెంకట రాయుడు, తాళ్లూరి రామకృష్ణ, ఉప్పులూరి రామకోటేశ్వరరావు, వీరవల్లి రాఘవులు, వీరవల్లి రామారావు, కొయ్యలమూడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

18 నుంచి షటిల్ బాడ్మింటన్ టోర్నమెంట్

విశాలాంధ్ర - అమలాపురం : ఈ నెల 18 నుంచి మూడు రోజుల పాటు అమలాపురం ఆఫీసర్స్ రిక్రియే షన్ క్లబ్ ఇండోర్ స్టేడియంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ షటిల్ బాడ్మింటన్ టోర్నమెంట్ జరుగు తుందని కోనసీమ షటిల్ బ్యాడ్మింటన్ అసోసి యేషన్ ప్రతినిధులు మెట్ల రమణబాబు, అల్లాడ శరత్ బాబులు తెలిపారు. ఎంతో ప్రతిష్ఠాత్మక ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని మెట్ల రమణబాబు తెలిపారు. అంతర్జాతీయ క్రీడాకారులు సాత్విక్ సాయిరాజ్ సూచనలతో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని మెట్ల చెప్పారు. స్థానిక దుడ్డువారి అగ్రహారంలోని ఆఫీసర్స్ క్లబ్‌లో డబుల్స్, వెటరన్స్ డబుల్స్ విభాగాల్లో ఈ పోటీలు జరుగుతాయి. ఎంట్రీ ఫీజు రూ.1000 చెల్లించాలన్నారు మెన్స్ డబుల్స్ విన్నర్‌కు రూ.50,000, రన్నర్‌కు రూ.30,000, తృతీయ బహుమతిగా రూ.20,000, నాల్గవ స్థానంలో నిలిచిన వారికి రూ.10,000 నగదు బహుమతులను అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు రంకిరెడ్డి కాశీ ప్రకటించారు. వెటరన్స్ డబుల్స్ విన్నర్‌కు రూ.30,000, రన్నర్‌కు రూ.20,000 నగదు బహుమతులను అందజేస్తామన్నారు. సాధనాల శ్రీనివాసరావు మెమోరియల్ పేరిట నిర్వహిస్తున్న ఈ పోటీల ప్రచార పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రంకిరెడ్డి కాశీ విశ్వనాథం దంపతులు, పిఎస్ శర్మ, యాళ్ళ నాగ సతీష్, గోకరకొండ నాగేంద్ర, కల్వకొలను బాబు, నల్లా శివ తదితరులు పాల్గొన్నారు.

సురేష్ బాబుకు బెస్ట్ డాక్టర్ అవార్డు

విశాలాంధ్ర - పిఠాపురం : పట్టణంలోని ఎంఎస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ గంగిరెడ్డి సురేష్ బాబుకు ఇండియన్ హెల్త్ అవార్డ్ ఫర్ బెస్ట్ డాక్టర్ అవార్డు వచ్చినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆ ప్రకటనలో న్యూ ఢిల్లీలో సోమవారం ది ఎకనామిక్ ఫర్ హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ గ్రోత్ సంస్థ వారు నిర్వహించిన అవార్డుల ప్రదానం కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాలోనే మొట్టమొదటి సారిగా ఆర్థోపెడిక్ రుమటాలజీ (కీళ్ళవాతము) వైద్య నిపుణులుగా సురేష్ అవార్డు అందుకున్నారన్నారు. అవార్డు అందుకున్న ఆయనను పలువురు అభినందించారు.

మణిపూర్ సంఘటనపై శాంతియుత ర్యాలీ

విశాలాంధ్ర - ఉప్పలగుప్తం : ఉప్పలగుప్తం మండల పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై, స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలు, అరాచకాలు, దౌర్జన్యకాండను నిరసిస్తూ మంగళవారం ర్యాలీగా వెళ్లి తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఉప్పలగుప్తం మండల పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మెండి దైవదాస అధ్యక్షులు చిక్కం దానియెల్, బీర బాలరాజు, వైసిపి నాయకులు పినిపే జయరాజు, సర్పంచులు సమాఖ్య మండల అధ్యక్షులు కడిమి చిన్నవ రాజు, దలిత నాయకులు ఇసుకపట్ల రఘుబాబు జయమణి సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, యర్రంశెట్టి రామచంద్రరావు జొన్నాడ శ్రీదుర్గ చిన్నా, ఎంపిటిసి పెట్టా అప్పారావు, కొంకి ఏడుకొండలు, కాంగ్రెస్ నాయకులు జంగా గౌతమ్ చీకట్లల చిన్నబ్బాయి, అయితాబత్తుల సుభాషిని రామాంజనేయులు, సంఘ విశ్వాసులు మండల పాస్టర్లు పాల్గొన్నారు.

వరద గాయం

- **పూర్తిగా అందని సాయం**
- **ఆకలితో అల్లాడుతున్న బాధితులు**
- **లంకల ముఖం చూడని పాలకులు**

విశాలాంధ్ర - అమలాపురం : గోదావరి వరద ఉధృతి మూలంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లోని లంక గ్రామాలు లోతట్టు ప్రాంతాలు వరద నీటిలో తేలియాడుతున్నాయి. వరద ప్రభావం గట్టిగా ఉన్న 9 మండలాలలోని ఆత్రేయపురం, రావులపాలెం, కొత్తపేట, అయిన విల్లి, ముమ్మిడివరం, ఐ పోలవరం, కాట్రేని కోన, మామిడికుదురు, రాజోలులోని 30 గ్రామాలు, 24 ఆవాసాలలో 749 కుటుంబాల లోని 1,321 మంది వరద ప్రభావానికి నిరాశ్ర యులు అయ్యారని అధికారుల కాకిలెక్కలు చెబుతున్నా అంతకు మించిన కష్టం, నష్టం జరిగిపోయింది. వారం రోజులుగా వరద బాధి తులు ఆకలితో అల్లాడిపోతున్నారు. దాచుకున్న గ్రాసం కొన్నిరోజులకే అయిపోవడంతో వరద భాదితుల ఆకలి కేకలు లంకలు దాటి బయటి ప్రపంచంలో వున్న ప్రభుత్వానికి, అధికారులకు, ప్రజా ప్రతినిధుల చెవికి చేరటం లేదని బాధితులు ఆవేదన చెందుతున్నారు. బాధితులకు ప్రభుత్వ సాయం అందించేందుకు అంచనాలు వేస్తున్నారు గానీ సాయం పూర్తి స్థాయిలో చేరటం లేదని వారు ఆందోళన చెందుతున్నారు. 15 అడుగుల ప్రమాదకర స్థాయిని దాటి వరద నీటి మట్టం పెరిగిన గోదావరి పోటులో చిక్కుకున్న బాధితులు ఇళ్లను వదిలి బయటి ప్రపంచంలోకి రావటానికి దొంగల భయంతో లంకల్లోని ఇళ్లను వదిలి వచ్చేందుకు భయపడు తున్నారు. అలా వచ్చారంటే రాత్రి దొంగలు పడవలు బోట్లు మీద వచ్చి కొబ్బరి చెట్టు గెలలు నరుక్కుపోయి కొబ్బరి రాశులు, ఇళ్లను లూటీ చేసేస్తారని భయపడి బయటి ప్రపంచలోకి రానంటున్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి బృందాలుగా విడదీసి సహాయక చర్యలు ముమ్మరం చేశారు. ఈ వరదల వల్ల జిల్లాలో ఒక ఇల్లు దెబ్బ తిన్నదని, కోనసీమ జిల్లాలో 71 పునరావాస కేంద్రాలను సిద్ధం చేసి, ముందుగా వరద ప్రభావానికి నిరాశ్రయులైన వారి కొరకు 20 పునరావాస కేంద్రాలను ప్రారంభించి సుమారుగా 21,756, ఆహార ప్యాకెట్లను సరఫరా చేయడం జరిగిందన్నారు. వరద ముంపునకు గురైన ప్రజలకు అధికారులు అందిస్తున్న సహాయానికి ఎటూ పొంతన ఉండటం లేదని బాధితులు ఆవేదన చెందుతున్నారు. 3,787 మంది ముంపు బాధితులను, సామాగ్రిని 172 బోట్లు ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించామని చెబుతున్న అధికారుల లెక్కలు పొంతన కుదరటం లేదు. జిల్లా వ్యాప్తంగా వరి నాట్లు వేసిన 143 హెక్టార్ల లోని పంట, జిల్లా వ్యాప్తంగా 54 హెక్టార్ల విస్తీర్ణంలో వరి నారుమళ్లు, 378 హెక్టార్లలో ఉద్యాన పంటలు వరద నీటిలో మునిగాయని అధికారులు తెలిపారు.

రోగికి ఆపద్బంధువు నర్సు

విశాలాంధ్ర - గోపాలపురం : మనిషికి సమాజంలో గౌరవం, గుర్తింపు నిచ్చే వృత్తి రోగులకు సేవలు అందించే వృత్తి మాత్రమేనని(నర్సు) రాష్ట్ర హోం శాఖ, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. మంగళవారం స్థానిక కొండవీటి డిగ్రీ మరియు నర్సింగ్ కళాశాలలో క్యాపింగ్ డే ఆ సంస్థ కరెస్పాం డెంట్ కె ఎస్ డి ఆశీర్వాదం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా హోం మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ రోగులకు సేవలు అందించే మీకు ఎంతో సహనం అవసరమని ప్రేమతో వైద్య సేవలు అందించాలని సూచించారు.కేవలం ఉద్యోగానికి మాత్రమే కాకుండా తమ సేవల ద్వారా సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. కరస్పాండెంట్ కే ఎస్ డి ఆశీర్వాదం మాట్లాడుతూ మెట్ట ప్రాంతపు పేద విద్యార్థులకు అసమాన విద్యను అందించటమే తమ సంస్థ ధ్యేయమని అన్నారు. నర్సింగ్ ఇనిస్టిట్యూట్ ద్వారా కూడా గ్రామీణ పల్లె ప్రాంత విద్యార్థులకు స్వల్ప ఫీజులతో తమ వంతు సేవలు అందిస్తున్నామన్నారు. మొదటి బ్యాచ్ లో 39 మంది నర్సింగ్ విద్యార్థులకుమంత్రి తానేటి వనిత చేతుల మీదుగా నర్సింగ్ విద్యార్థులకు క్యాపింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సునీత, జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ డాక్టర్ సామ్రాజ్యం, గోపాలపురం సిహెచ్సి డాక్టర్ మెర్సి, వైకాపా నాయకులు వెలగా శ్రీరామ్మూర్తి, ఎస్కే ఖాదర్ వలీ, సాలి వేణు, కూసం రామ్మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ ముల్లంగి శ్యాంసుందర్ రెడ్డి ముల్లంగి శ్రీనివాసరెడ్డి కప్పల వరలక్ష్మి నర్సింగ్ విద్యార్థినిలుఅధ్యాపకులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన ఏరువాక శాస్త్రవేత్తలు

విశాలాంధ్ర - ముమ్మిడివరం : ముమ్మిడివరం మండలంలో వరద ముంపునకు గురైన వరి పంట లను ఏరువాక శాస్త్రవేత్తలు పరిశీ లించారు. వరదలు వర్షాలతో ముంపునకు గురైన వరి పంటలను వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు పాటించి తెగుళ్ళకు గురికాకుండా తగు చర్య తీసుకోవాలని ఏరువాక శాస్త్రవేత్తలు డాక్టర్ వి గౌరీ, డాక్టర్ పి ప్రదీప్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా నేటి మునిగిన పంటలను త్వరితగతిన నీరు దిగేలాచర్యలు చేపట్టాలని సూచించారు.

పంచాయతీరాజ్ గెజిటెడ్ అధికారుల సంఘం కన్వీనర్‌గా నాతి బుజ్జి

విశాలాంధ్ర - ఆత్రేయపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయితీ రాజ్ గెజిటెడ్ అధికారుల సంఘం కన్వీనర్‌గా ఎన్నికైన ఎంపిడిఓ నాతి బుజ్జిని కొత్తపేట నియో జకవర్గ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి, పలువురు ప్రజా ప్రతి నిధులు, మండల స్థాయి అధికారులు, మంత్రిత్వ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, విద్యాశాఖ సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బంది, డిజిటల్ అసిస్టెంట్‌లు, ప్రధానోపాధ్యాయులు, మండలములోని చర్చి పాస్టర్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ ఎంపిడిఓ ఎంతో మంచి సేవలు అందిస్తున్నారని, రాష్ట్ర పంచాయతీరాజ్ గెజిటెడ్ అధికారుల సంఘం కన్వీనర్‌గా ఎన్నిక కావడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

చిర్ల జగ్గిరెడ్డికి ఏఎన్ఎంల వినతి పత్రం

విశాలాంధ్ర - రావులపాలెం : రావులపాలెం మండల పరిధిలోని సచివాలయ ఏఎన్ఎంలు సోమ వారం ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డిని ఆయన గృహంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. సచివాల యాల్లో పనిచేస్తున్న ఏఎన్ఎంలకు మూడు సంవత్స రాలు పూర్తయిన సందర్భంగా, ఎంపిహెచ్ఎ(ఎఫ్) గ్రేడ్-2గా పదోన్నతి కల్పిస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని, గ్రేడ్-2లకు వర్తించే అలవెన్సులు వర్తింపజేయాలని, వైద్య ఆరోగ్య శాఖలో 10 నుండి 18 సంవత్సరాలు పని చేసిన వారి సర్వీసులను పరిగణనలోకి తీసుకోవాలని, విద్యార్హతలను బట్టి పదోన్నతులు కల్పించాలని, బయోమెట్రిక్ రోజు కొకసారి గ్రామ సచివాలయ పరిధిలో ఎక్కడి నుండైన వేసుకునే వెసులుబాటు కల్పించాలని, యాప్‌ల నుండి పనిభారం తగ్గించాలని వారి సమస్యలు వినతి పత్రం ద్వారా ఎమ్మెల్యేకు అందజేసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఆయన్ను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు అనసూయ, సింగం సుబ్బలక్ష్మి, సత్యవేణి, రాజేశ్వరి, సచివాలయ ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌ల విక్రయాలపై కార్పొరేషన్ దాడులు

- 49 చోట్ల తనిఖీలు, 350 కేజీలు స్వాధీనం
- రూ.21వేల పెనాల్టీ

విశాలాంధ్ర - కాకినాడ : నిషేధించిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై కాకినాడ నగరపాలక సంస్థ కొరడా ఝుళిపించింది. మంగళవారం కాకినాడలో విస్తృత దాడులు నిర్వహించి పెద్ద ఎత్తున కేసులు నమోదు చేసింది. 49 చోట్ల తనిఖీలు నిర్వహించి 350 కేజీల ప్లాస్టిక్‌క్యారీ బ్యాగ్‌లను స్వాధీనం చేసుకోవడంతోపాటు ఆయా దుకాణాల నుండి రూ.21వేలు అపరాధ రుసుం వసూళ్ళు చేశారు. నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ మహేష్‌కుమార్ రావిరాల ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు పర్యవేక్షణలో ప్రజారోగ్య విభాగం ఈ తనిఖీలు నిర్వహించింది. ప్రధానంగా చిన్నచిన్న దుకాణాల నుంచి ప్లాస్టిక్‌క్యారీ బ్యాగ్‌లను విక్రయించే షాపులు, విజయవాడ నుంచి రవాణా అవుతున్న సరుకును కూడా దాడుల్లో పట్టుకున్నారు. ఎంహెచ్‌వో డాక్టర్ పృధ్వీచరణ్ సమక్షంలో శానిటరీ సూపర్‌వైజర్ రాంబాబు, ఇతర ఉద్యోగులు వార్ఫురోడ్డులోని ఓ ట్రాన్స్‌పోర్టు కంపెనీలో తనిఖీలు నిర్వహించారు. హనుమాన్ జంక్షన్ నుంచి వచ్చిన 200 కేజీల ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకుని ఆ సరుకును సీజ్ చేశారు. తనిఖీల్లో శానిటరీ సూపర్‌వైజర్ జిలానీ, ఆయా ప్రాంతాల్లోని శానిటరీ ఇన్స్‌పెక్టర్లు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణం చేపట్టండి

విశాలాంధ్ర- దేవరపల్లి: దేవరపల్లి మండలం త్యాజంపూడి నుండి యాదవోలు వరకు తక్షణమే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని గోపాలపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ ఇంచార్జ్ డి. సువర్ణ రాజు అన్నారు. మంగళ వారం దేవరపల్లి మండలడిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సువర్ణ రాజు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి త్యాజంపూడి టు యాదవోలు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టకపోవడం వలన ప్రజలు, రైతులు, వాహనచోదకులు, విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. చినుకు పడితే గోతులుగా ఉండే ఈ రోడ్డు గుండా ప్రయాణించాలంటే ఎంతో కష్టపడాల్సి వస్తుందని అన్నారు. ఈ రోడ్డు నిర్మాణం ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై తాము జూలై 23 తేదీన త్యాజంపూడి నుండి యాదవోలు గ్రీన్ ఫీల్డ్ హైవే వరకు దాదాపు వెయ్యి మందితో పాదయాత్ర చేపట్టామని ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ సమస్యలను పై అధి కారుల దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. కొవ్వూరు ఆర్డీవోకు ఎమ్మెల్యేకు జిల్లా కలెక్టర్కు రిజిస్టర్ పోస్టు ద్వారా పంపించినట్లు సువర్ణ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు కంబాల సత్తిబాబు, జాజిమొగ్గల శ్రీనివాస్, కాట్నం గణేష్, సూరిశెట్టి బాలు, కొడమంచిలి శ్రీను, అనిశెట్టి శ్రీనివాస్, దాసం శ్రీనివాస్, పుట్టా కాశీ విశ్వనాథం, వీర మహిళలు వెళ్ళటం కమల, సీతారత్నం, సూర్య కుమారి, సలాది వేణుమాధవి, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకార సంఘం నాయకులు వీర్రాజు మృతి

విశాలాంధ్ర - కాట్రేనికోన : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ మత్స్యకార సొసైటీ సభ్యులు, కాంట్రాక్టర్ లంకే వీర్రాజు(55) మంగళవారం అనారోగ్యంతో కాట్రేనికోన స్వగృహంలో మృతి చెందారు. ఆయనకు భార్య ,కుమారుడు, కుమార్తె ఉన్నారు. మత్స్యకార సొసైటీ ద్వారా వీర్రాజు మత్స్య కారులకు అనేక సేవలు అందించారు. చిన్న కాంట్రాక్టర్‌గా మంచి పేరు తెచ్చుకున్నారు. వీర్రాజు మృతికి మత్స్యకార సొసైటీ అధ్యక్షులు పాలెపుసత్యం, మాజీ జెడ్పిటిసి పాలెపు ధర్మారావు, రాధాకృష్ణ, సంఘాని పోతురాజు తదితరులు సంతాపం తెలిపారు.

పాస్‌పోర్టు పడిపోయినది

చెయ్యేరు గ్రామ నివాసి అయిన **కటారి ప్రవీణ్, తండ్రి ఏసురత్నం** అను నేను నా పాస్‌పోర్టు నెం. **జె.2331702**ను జిరాక్స్ తీసుకొనుటకు ఇంటి దగ్గర నుండి చెయ్యేరు సెంటర్‌కు వెళ్లినప్పుడు మార్గమధ్యలో జారిపడిపోయినది. దొరికినవారు తెలియజేయగలరు.

కటారి ప్రవీణ్, తండ్రి ఏసురత్నం
చెయ్యేరు, జల్లగుంట
సెల్ : 99598 25954

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE : KAKINADA

S.O.P. No. 13/2023

Between:
1) Ambadipudi Venkata Anantha Bhanumathi
2) Varanasi Venkata Ramadevi
3) Emani Venkata Visalakshi
4) Gollapalli Venkata Srinivasa Giridhar
5) Gollapalli Venkata Srinivasa Kalyan Ram
6) Nittala Lalitha Devi
7) Rallapalli Kiran Kumar
8) Rallapalli Panduranga Vithal
...Petitioners

and

Union Bank of India,
Gandhi Nagar Branch, Kakinada.
...Respondent

పై నెంబరు పిటీషను చనిపోయిన శ్రీమతి ప్రబల ఇందిరాదేవి గారి వారసులుగా గుర్తిస్తూ Succession Certificate ఇప్పించవలసి కోరుచూ పిటీషను దాఖలు చేసినారు. కావున పై విషయములో ఎవరికైననూ ఎటువంటి అభ్యంతరములు ఉన్ననూ పై కోర్టువారి ఎదుట **ది. 04-09-2023వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి తెలుపుకొనగలరు. లేని యెడల పిటీషనర్లు కోరిన పరిహారము ఇవ్వబడునని గ్రహించవలెను.

కె.వి.వి.చలపతి, M.A., B.L., D.P.M.,
ఉద్దండ ఉమా గౌరి, B.A., L.L.B., అడ్వకేట్స్
డో.నెం.9-11-36, గాంధీ బొమ్మ దగ్గర,
కాకినాడ. సూకాలమ్మ గుడి వీధి, గాంధీనగర్,
ది.31-7-2023 కాకినాడ. సెల్: 9848260426

సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర - కాకినాడ : డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో నమోదైన సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. మంగళ వారం కాకినాడ కలెక్టరు కార్యాల యం నుంచి జిల్లా కలెక్టరు డాక్టర్ కృతికాశుక్లా ఉదయం 10:30 గంటల నుంచి 11.30 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాల్లో వివిధ ప్రాంతాల నుంచి 13 మంది.. విద్య, ఉపాధి, భూ సర్వే, భూ సమస్యలు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, లేఔట్ల క్రమబద్ధీకరణ, పారిశుద్ధ్యం వంటి సమస్యలపై టోల్ ఫ్రీ నెంబర్ 18004253077కు ఫోన్ చేసి జిల్లా కలెక్టరుకు నేరుగా తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కృతికాశుక్లా మాట్లాడుతూ ప్రజల సమస్యల్ని నేరుగా తెలుసుకునేందుకు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని ప్రతి మంగళవారం నిర్వహిస్తున్నామన్నారు. ఫోన్ ద్వారా తెలియజేసిన 13 మంది వ్యక్తుల సమస్యలను పరిష్కారం నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు పంపించినట్టు తెలిపారు. అధికారులు డయల్ యువర్ కలెక్టర్ కార్యాలయంలో నమోదైన సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి సకాలంలో పరిష్కరించాలని కలెక్టరు కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్వో కె.శ్రీధర్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో జీఎస్ఎస్ శ్రీనివాసు వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లూ...తగు జాగ్రత్తలు పాటించండి

విశాలాంధ్ర - శంఖవరం : శంఖవరం మండలం కత్తిపూడిలో మంగళవారం కత్తిపూడి ఆటో డ్రైవర్లతో అన్నవరం ఎస్సై కిషోర్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. డ్రైవర్ లంతా తప్పనిసరిగా యూనిఫారం ధరించి ట్రాఫిక్ నియమాలు నిబంధనలు పాటించాలన్నారు. చరవాణి మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని తెలిపారు. విద్యార్థులను ఎక్కించుకునే ఆటోలు చాలా జాగ్రత్తగా వాహనం నడిపి పాఠశాలలో సురక్షితంగా దింపాలన్నారు. రాత్రి సమయంలో జాతీయ రహదారులూ ఆటోలు నడిపే వారు జాగ్రత్తగా ఉండాలని ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే అపరిచిత వ్యక్తులను రాత్రి సమయంలో ఎక్కించుకునేటప్పుడు తగు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచనలు ఇచ్చారు. ఈ సమావేశంలో ఆటో డ్రైవర్స్ పాల్గొన్నారు.

కృషి, పట్టుదలతోనే ఉన్నత శిఖరాలకు ఎదగాలి

విశాలాంధ్ర - గోపాలపురం : కృషి పట్టుదలతోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఎమ్మెల్యే తలారి వెంకటరావు తెలిపారు. మంగళవారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం డివైఈవో తిరుమల దాసు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం అందించే పలు రకాలైన సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు విద్యలో మరియు క్రీడలలో ఆణిముత్యాలుగా విరాజిల్లాలని సూచించారు. పేదరికం విద్యకు ఆటంకం కాదని విద్యలో ప్రావీణ్యతను పెంపొందించుకొని తల్లిదండ్రులకు మీ ఊరికి మంచి పేరు తీసుకురావాలన్నారు. గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల మండలాలకు చెందిన తొమ్మిది మంది విద్యలో రాణించిన విద్యా ఆణి ముత్యాలకు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన ప్రకాష్ రావు పాలెం గ్రామానికి చెందిన అచ్యుత నాగ వెంకట సత్య సూర్య ప్రసాద్‌కు రూ.15000, ద్వితీయ శ్రేణిలో సాధించిన ఇద్దరు కి రూ.10000, తృతీయ స్థానం సాధించిన 6 గురు విద్యార్థులకు రూ.5000 నగదు తో పాటు విద్యార్థులను వారి తల్లిదండ్రులను దుశ్శాలువ, మెమొంటోలతో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు ఉండవల్లి సత్యనారాయణ, కెవికె దుర్గారావు,ఏఎంసీ చైర్మన్ కె. జనార్ధన్,ఎంఈఓ జి. శ్రీనివాసరావు, వైకాపా నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE 1ST ADDL. SENIOR CIVIL JUDGE : KAKINADA

I.P. No. 28/2023

Between:
KANURI RAMALINGESWARA RAO, S/o. Veerabhadrarao, Rayabhupalapatnam, Peddapuram Mandal, Kakinada District; at present Residing of D.No. 2-244, Market Street, Georgepeta, Tallarevu Mandal, Kakinada District, A.P. ...Petitioner

and

JAKKA VEERA VENKATA SATYANARAYANA and 107 Others ...Respondents

To,
1) **Jakka Veera Venkata Satyanarayana,** S/o. Lovaraju, Georgepeta, Tallarevu Mandal, Kakinada District.
2) **Jakka Veerabhadram,** S/o. Lovaraju, Georgepeta, Tallarevu Mandal.
3) **Jakka Venkata Ramana,** S/o. Veeraraju, Thatiparthi, Gollaprolu Mandal.
4) **Kanuri Balasubrahmanyam,** S/o. Veerabadrarao, R.B. Kothuru, Peddapuram Mandal.
5) **Morampudi Surraju,** S/o. Narayudu, R.B. Patnam, Peddapuram Mandal.
6) **Nimmalapudi Surendra,** S/o. Subbanna, Bommala Temple Street, Peddapuram Mandal.
7) **Nimmalapudi Satyanarayana,** S/o. Subbanna, Bommala Temple Street, Peddapuram Mandal.
8) **Viyyuri Lovaraju,** S/o. Suryanarayana, Meesala Chinnayya Gari Veedhi, Garuvu Turangi, Kakinada.
9) **Viyyuri Venkatalakshmi,** W/o. Suryanarayana, Meesala Chinnayya Gari Veedhi, Garuvu Turangi, Kakinada.
10) **Darapureddi Satyanarayana,** S/o. Tatharao, Peddapuram, Peddapuram Mandal.
11) **Thogu Madhusudhanarao,** S/o. Lakshmanaswamy, Peddapuram, Peddapuram Mandal.
12) **Pediredla Ramakrishna,** S/o. Sriramulu, Old Hospital Street, Peddapuram.
13) **Pinagadi Satyanarayana alias Annavaram,** S/o. Guravayya, Bommala Temple Street, Peddapuram Mandal.
14) **Vatturi Radhakrishna Murthy,** S/o. Satyanarayana, Gedellanka, Mummudivaram.
15) **Vatturi Venkatanarayanarao,** S/o. Satyanarayana, Gedellanka, Mummudivaram.
16) **Vatturi Narayanarao,** S/o. Markendeyulu, Gedellanka, Mummudivaram.
17) **Sri Karthikeya Enterprises,** Narayana School Street, Anaparthi.
18) **Gunnam Venkatarao,** S/o. Apparao, R.B. Patnam, Peddapuram Mandal.
19) **Nallula Govindaraju,** S/o. Sambamurthy, R.B. Patnam, Peddapuram Mandal.
20) **Pasala Nageswara Rao,** S/o. Subbarao, R.B. Patnam, Peddapuram Mandal.
21) **Sri Sivapriya Traders,** Prop.: R.Veeranjaneya Prasad, Z. Ragampeta, Jaggampeta.
22) **Kota Ammanna Choudary,** S/o. Krishnamurthy, R.B. Patnam, Peddapuram Mandal.
23) **Giduthuri Venkatalakshmi,** W/o. Durgarao, Georgepeta, Tallarevu Mandal.
24) **Jakka Seetharathnam,** W/o. Satyanarayana, Georgepeta, Tallarevu Mandal.
25) **Giduthuri Murali Krishna,** S/o. Seetharamayya, Bapiraju gari Veedhi, Mandapeta.
26) **Giduthuri Nageswara Rao,** S/o. Seetharamayya, Bapiraju gari Veedhi, Mandapeta.
27) **Jakka Padmavathi,** W/o. Venkanna, Georgepeta, Tallarevu Mandal.
28) **Seelamanthula Ramakrishna,** S/o. Veerabadrarao, Georgepeta, Tallarevu Mandal.
29) **Kanuri Tirumala,** W/o. Ramakrishna, Gollapuntha Colony, Mandapeta.
30) **Sandalla Sairamakrishna,** S/o. Sathiraju, R.B. Patnam, Peddapuram Mandal.
31) **Devalla Ramakrishna,** S/o. Venkatarao, R.B. Patnam, Peddapuram Mandal.
32) **Yeleti Veeraju,** R.B.Patnam, Peddapuram Mandal.
33) **Atlu Saibabu,** S/o. Narayanarao, R.B. Patnam, Peddapuram Mandal.
34) **Kantipudi Venkateswarao,** S/o. Raju, R.B. Patnam, Peddapuram Mandal.
35) **Desina Krishnamurthy,** S/o. Gopalakrishna, R.B. Patnam, Peddapuram Mandal.
36) **Nallula Govind,** S/o. Sambamurthy, R.B. Patnam, Peddapuram Mandal.
37) **Vundavilli Satyanarayana,** S/o. Tirapathayya, R.B. Patnam, Peddapuram Mandal.
38) **Sthaliki Raju,** S/o. Thathayya, R.B. Patnam, Peddapuram Mandal.
39) **Kantipudi Rammurthy,** S/o. Thammayya alias Abbayi, R.B. Patnam, Peddapuram Mandal.
40) **Pakkurthi Venkatarao,** S/o. Ganganna, R.B. Patnam, Peddapuram Mandal.
41) **Atlu Veera Venkata Ramana,** S/o. Naryanarao, R.B. Patnam, Peddapuram Mandal.
42) **Kanuri Veera Venkatarao,** S/o. Veeranna, R.B. Patnam, Peddapuram Mandal.
43) **Kanuri Satyanarayana,** S/o. Veeranna, R.B. Patnam, Peddapuram Mandal.
44) **Batreddy Venkateswarlu,** S/o. Bandabbayi, China Brahmadevam, Peddapuram Mandal.
45) **Kalla Chandra Rao,** S/o. Nagaraju, R.B. Patnam, Peddapuram Mandal.
46) **Pilli Veerraju,** S/o. Sathiraju, R.B. Patnam, Peddapuram Mandal.
47) **Penkey Apparao,** S/o. Suryanarayana, R.B. Patnam, Peddapuram Mandal.
48) **Pasala Subbarao,** S/o. Ramanna, R.B. Patnam, Peddapuram Mandal.
49) **Nimmalapudi Parvathi,** W/o. Gogaraju, R.B. Patnam, Peddapuram Mandal.
50) **Maarni Venkanna,** S/o. Ramarao, R.B. Patnam, Peddapuram Mandal.
51) **Nimmalapudi Srinivas,** S/o. Brahmanandam, R.B. Patnam, Peddapuram Mandal.
52) **Sandalla Subbarao,** S/o. Gogayya, R.B. Patnam, Peddapuram Mandal.
53) **Sanipeeni Veerraju,** S/o. Suryarao, R.B. Patnam, Peddapuram Mandal.
54) **Gandepalli Satyavathi,** W/o. Ramana, R.B. Patnam, Peddapuram Mandal.
55) **Kantipudi Ramakrishna,** S/o. Venkataraju, R.B. Patnam, Peddapuram Mandal.
56) **Kurikuri Subbarao,** S/o. Rajabbayi, R.B. Patnam, Peddapuram Mandal.
57) **Maarni Kasiviswanath,** S/o. Sathiraju, R.B. Patnam, Peddapuram Mandal.
58) **Sandalla Veera Venkata Satyanarayana,** S/o. Sathiraju, R.B. Patnam, Peddapuram Mandal.
59) **Vegi Suribabu,** S/o. Veeraju, R.B. Patnam, Peddapuram Mandal.
60) **Jujjavarapu Bullingam,** S/o. Govind, R.B. Patnam, Peddapuram Mandal.
61) **Morampudi Adinarayana,** S/o. Narayudu, R.B. Patnam, Peddapuram Mandal.
62) **Pasala Govind,** S/o. Veerabadrarao, R.B. Patnam, Peddapuram Mandal.
63) **Vadduparthi Brahmam,** S/o. Badram, R.B. Patnam, Peddapuram Mandal.
64) **Nalajani Veeraju,** S/o. Ramanna, R.B. Patnam, Peddapuram Mandal.
65) **Desina Bullammayi,** W/o. Pattabhiramayya, R.B. Patnam, Peddapuram Mandal.
66) **Vallapu Satyanarayana,** S/o. Subbarao, R.B. Patnam, Peddapuram Mandal.
67) **Vallapu Dorababu,** S/o. Suryarao, R.B. Patnam, Peddapuram Mandal.
68) **Piratla Rangabbayi,** S/o. Venkataraju, R.B. Patnam, Peddapuram Mandal.
69) **Gaddhe Thathayya,** S/o. Veeraju, R.B. Patnam, Peddapuram Mandal.
70) **Maarni Sathiraju,** R.B. Patnam, Peddapuram Mandal.
71) **Nimmalapudi Satyanarayana,** S/o. Balaramurthy, R.B. Patnam, Peddapuram Mandal.
72) **Nimmalapudi Nandiraju,** S/o. Rammurthy, R.B. Patnam, Peddapuram Mandal.
73) **Kerla Satyanarayana,** S/o. Venkatarao, R.B. Patnam, Peddapuram Mandal.
74) **Putta Satyanarayana,** S/o. Krishnamurthy, R.B. Patnam, Peddapuram Mandal.
75) **Chundru Satyanarayana,** S/o. Mallikharjunarao, R.B. Patnam, Peddapuram Mandal.
76) **Chundru Lakshminarayana,** S/o. Mallikharjunarao, R.B. Patnam, Peddapuram Mandal.
77) **Chundru Jogeswarao,** S/o. Mallikharjunarao, R.B. Patnam, Peddapuram Mandal.
78) **Vundavilli Padmaraju,** S/o. Venkataraju, R.B. Patnam, Peddapuram Mandal.
79) **Nimmalapudi Rajabbayi,** S/o. Venkataraju, R.B. Patnam, Peddapuram Mandal.
80) **Kurukuri Suryanarayana,** S/o. Venkararaju, R.B. Patnam, Peddapuram Mandal.
81) **Gopi Seshagiri,** S/o. Veeraju, R.B. Patnam, Peddapuram Mandal.
82) **Pasala Veeraju,** S/o. Sathiraju, R.B. Patnam, Peddapuram Mandal.
83) **Jojja Sathabbayi,** S/o. Rangarao, R.B. Patnam, Peddapuram Mandal.
84) **Pasala Chinnarao,** S/o. Sathiraju, R.B. Patnam, Peddapuram Mandal.
85) **Gokina Brahmanandam,** S/o. Sathiraju, R.B. Patnam, Peddapuram Mandal.
86) **Dommeti Sivalakshmi,** W/o. Veeraju, R.B. Patnam, Peddapuram Mandal.
87) **Parattipati Veeravenkata Satyanarayana,** S/o. Satyanarayana, Vetlapalem, Peddapuram Mandal.
88) **Vaaguveera Savyalakshmana Kumar,** S/o. Raju, Peddapuram, Peddapuram Mandal.
89) **Bobbili Nagendra,** S/o. Suryarao, Kothapeta, Peddapuram Mandal.
90) **Vaagu Veera Sathish Kumar,** S/o. Raju, Vaaguvari Street, Yeleswaram.
91) **Kalthuri Ramalakshmi,** W/o. Suryarao, R.B. Patnam, Peddapuram Mandal.
92) **Bikkina Suryabaskararao,** S/o. Acharyulu, Vadlamuru, Peddapuram Mandal.
93) **Kothum Srinivas,** S/o. Suryarao, R.B. Patnam, Peddapuram Mandal.
94) **Pasala Rambabu,** S/o. Subbarao, R.B. Patnam, Peddapuram Mandal.
95) **Kothum Venkataramana,** S/o. Sathiraju, R.B. Patnam, Peddapuram Mandal.
96) **Pakkurthi Venkatarao,** S/o. Ganganna, R.B. Patnam, Peddapuram Mandal.
97) **Dommeti Rambabu,** S/o. Venkataraju, R.B. Patnam, Peddapuram Mandal.
98) **Jujjavarapu Satyanarayana,** S/o. Seetharamayya, R.B. Patnam, Peddapuram Mandal.
99) **Jujjavarapu Chandrarao,** S/o. Sathiraju, R.B. Patnam, Peddapuram Mandal.
100) **Sree Foods,** Prop. M.S.V.V. Satyanaryana, Samalkota Road, Peddapuram.
101) **Sandalla Baskararao,** S/o. Narayya, R.B. Patnam, Peddapuram Mandal.
102) **Tekumudi Paparao,** S/o. Nallabbulu, R.B. Patnam, Peddapuram Mandal.
103) **Kalthuri Venkataramana,** S/o. Veerraju, R.B. Patnam, Peddapuram Mandal.
104) **Manyam Sriramulu,** S/o. Apparao, R.B. Patnam, Peddapuram Mandal.
105) **Desina Varalakshmi,** W/o. Srinivas, R.B. Kothuru, Peddapuram Mandal.
106) **Gunnam Veeravenkata Satyanarayana,** S/o. Chinaveerraju, R.B. Patnam, Peddapuram Mandal.
107) **Kontipudi Abbu,** S/o. Veerayya, R.B. Patnam, Peddapuram Mandal.
108) **Valluri Ramakrishna,** S/o. Thathayya, R.B. Patnam, Peddapuram Mandal.

పై నెంబర్ పిటీషనును పిటీషనరు తనను ఇన్‌సాల్వెంటుగా డిక్లేర్ చేసి షెడ్యూలు దాఖలా ఆస్తులను రిసీవరు ద్వారా వ్యవహారము జరిపించమని కోరుచూ పిటీషను దాఖలు చేయడమైనది. కావున పై విషయములో ఎవరికైననూ ఎటువంటి అభ్యంతరములు ఉన్నను పై కోర్టువారి ఎదుట **ది. 31-08-2023వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయ్యి తెలుపుకొనగలరు. లేని యెడల పిటీషనరు కోరిన పరిహారము ఇవ్వబడును.

కె.వి.వి. చలపతి, M.A., B.L., D.P.M.
పి.ఎ.ఎస్. మూర్తి,
ఉద్దండ ఉమా గౌరి, B.A., L.L.B., అడ్వకేట్స్
డో.నెం.9-11-36, గాంధీ బొమ్మ దగ్గర, సూకాలమ్మ గుడి వీధి,
గాంధీనగర్, కాకినాడ. సెల్: 9848260426
కాకినాడ.
ది.31-7-2023

దోమల నియంత్రణ అందరి బాధ్యత

విశాలాంధ్ర-ఉంగుటూరు: దోమల నియంత్రణ అందరి బాధ్యత అని తాడేపల్లిగూడెం మలేరియా సబ్ యూనిట్ అధికారి వైవి లక్ష్మణరావు అన్నారు. మంగళవారం ఉంగుటూరు మండలం చేబ్రోలు, కాగుపాడు ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లో డా.కే.ఎస్.వర్మ, డా.శ్రావణ్, డా.పి.మానస, డా.శిరీష ల అధ్యక్షతన ఆశా డే సమావేశం నిర్వహించారు. ఆరోగ్య విస్తరణ అధికారి కే.శ్రీనివాసరావు, సామాజిక ఆరోగ్య అధికారి కే.రత్నరాజ్యం, ఆరోగ్య ఈ.వి.సుబ్బలక్ష్మిలు పాల్గొన్నారు.

నాచుగుంటలో పొలంబడి

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండలం నాచుగుంట గ్రామంలో మంగళవారం డాక్టర్ వైయస్సార్ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఉంగుటూరు ఏవో బాలిన వెంకటేష్ మాట్లాడుతూ పొలంబడి రైతులకు మట్టి నమూనాల సేకరణ, వాటి ఫలితాల విశ్లేషణ ఏ విధంగా చేస్తారో రైతులకు వివరించారు. సార్వా సాగు ఆశాజనకంగా ఉందని, రైతులు పంట పొలాలపై విచక్షణ రహితంగా ఎరువులు పురుగులు మందులు చల్ల వద్దన్నారు. కార్యక్రమంలో రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతులందరు ఈ-పంట నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: రైతులందరు ఈ-పంట నమోదు చేయించుకోవాలని తహశీల్దార్ జె వి సుబ్బారావు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యక్రమంలో ఈ-పంట నమోదు పై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఈ-పంట నమోదు చేయించుకోవడం ద్వారా ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే భీమా పొందవచ్చునని తెలిపారు. రైతు పండించిన పంటను సులభంగా విక్రయించుకోవచ్చన్నారు. రైతు భరోసా వంటి పలు సౌకర్యాలు పొందవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి డి.ముత్యాల రావు, వీఆర్వోలు, వ్యవసాయ, ఉద్యానవనం సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

గైర్హాజరవుతున్న వలంటీర్ల తొలగింపు

విశాలాంధ్ర-ద్వారకాతిరుమల: విధులకు తరచుగా గైర్హాజరవుతున్న 5గురు వార్డు వాలంటీర్లను విదుల నుండి తొలగించామని సచివాలయ కార్యదర్శి కృష్ణకుమారి తెలిపారు. ద్వారకాతిరుమల మండలం సత్తెనగూడెంకి చెందిన కుమ్మరి జ్యోతి, మానుకొండ శ్రీమన్నారాయణ, తానిగడప ప్రసన్న, బంటుమిల్లి శ్యామల, దున్నసాయికుమార్‌లు తమ విధులు సక్రమంగా నిర్వర్తించని కారణంగా 5గురు వాలంటీర్లను తమ విధులనుండి తొలగించినట్లు కృష్ణవేణి పేర్కొన్నారు.

ఏఈవోగా వాసుకు ప్రమోషన్

విశాలాంధ్ర-ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి దేవస్థానంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న ఎంఎస్ఎల్ శ్రీనివాస్ (వాసు)ని సీనియార్టీ ప్రకారం ఏఈవోగా పదోన్నతి కల్పిస్తూ దేవాదాయశాఖ ఉత్తర్వులు జారీచేసింది. ఈమేరకు ఆలయ కార్యనిర్వాహణాదికారి వేంద్ర త్రినాదరావు ఏఈవోగా పదోన్నతి పొందిన ధృవీకరణ పత్రాన్ని మంగళవారం అందజేశారు. ప్రమోషన్ పొందిన వాసుని అధికారులు, ప్రజాప్రతినిదులు, దేవస్థానం సిబ్బంది, ప్రజలు ప్రత్యక్షంగా అలాగే సోషల్ మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు.

రామచంద్ర విగ్రహానికి పూలమాలలు

విశాలాంధ్ర-ఉంగుటూరు: దివంగత మాజీ సర్పంచి గుణ్ణం రామచంద్రరావు గ్రామానికి చేసిన సేవలు నేటికీ మరువలేవమని పలువురు వక్తలు పేర్కొన్నారు. మంగళవారం ఉంగుటూరు మండలం నారాయణపురం గ్రామంలో రెండు చోట్ల దివంగత మాజీ సర్పంచ్ గుణ్ణం రామచంద్రరావు 67వ జయంతి వేడుకలు నిర్వహించారు. అరుంధతిపేట, పంచాయతీ కార్యాలయాల వద్ద ఉన్న గుణ్ణం రామచంద్రరావు విగ్రహాలకు పలువురు పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర రావు అభిమానులు, యువకులు, నారాయణపురం సర్పంచ్ దిద్ల అలకనంద శ్రీనివాస్, ఉంగుటూరు మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లా ఆనంద్ కుమార్, పార్టీలకు అతీతంగా రామచంద్ర రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

వరద బాధితులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-కొయ్యలగూడెం : వరద బాధితులను ఆదుకోవడానికి స్వచ్ఛంద సేవా సంస్థల వారు ముందుకు రావాలని కొయ్యలగూడెం మండల మానవతా శాఖ సంస్థ అధ్యక్షులు బొమ్మ మోహనరావు పేర్కొన్నారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా ముంపునకు గురైన పోలవరం నియోజకవర్గం వేలూరుపాడు మండలాల్లో చిగురు మామిడి, తూర్పు మెట్ట, బోడపల్లి, తదితర గ్రామాలలో 500 మంది వరద బాధితులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేసినట్టు సంస్థ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా మోహన్ రావు మాట్లాడుతూ ముంపునకు గురైన గిరిజన గ్రామాల ప్రజలను ఆదుకోవడానికి స్వచ్ఛంద సేవా సంస్థల వారు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముప్పనపల్లి వెంకటేశ్వరరావు , భవిరిశెట్టి నాగేశ్వరావు, వి ఎస్ ఎన్ స్వామి, నక్క బాబి, చంటిబాబు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

స్త్రీని ఒక మహాశక్తిగా తీర్చిదిద్దడం టిడిపికే సాధ్యం

విశాలాంధ్ర - పాలకొల్లు: స్త్రీ శక్తిని ఒక మహా శక్తిగా తీర్చిదిద్దడం ఒక్క టిడిపికి మాత్రమే సాధ్యమని టిడిపి రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు కర్నేన రోజారమణి అన్నారు. మంగళవారం పాలకొల్లు మండలం లంకలకోడేరు గ్రామంలో కోడిదుంప అంబేద్కర్ బొమ్మ వద్ద నుండి మహాశక్తి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కర్నేన రోజా రమణి మాట్లాడుతూ మహానాడు సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు ప్రకటించిన మినీ మ్యానిఫెస్టో "భవిష్యత్తుకు గ్యారెంటీ" సూపర్ సిక్స్ లో భాగంగా మహిళలకు పెద్దపీట వేశారని అన్నారు. మహిళా సాధికారత కోసమే మహాశక్తి పథకాన్ని ప్రవేశపెట్టారని మహిళలందరూ ఉత్సాహంగా పాల్గొని మహాశక్తి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. రాబోయే ఎన్నికలలో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ చొప్పల రజిని, ఎంపీటీసీ ఆకుల ధనలక్ష్మి, ద్రాక్షారపు జ్యోతి, తమ్మా లక్ష్మి, పాలా విజయ కుమారి, పోలినాటి నాగలక్ష్మి, బండారు ఆదిలక్ష్మి, కేతా భవాని, పితాని ఝాన్సీ రాణి, తాళ్లూరి విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ పంపిణీ పరిశీలన

విశాలాంధ్ర-ఉంగుటూరు: ప్రతి నెల ఒకటో తేదీన ఇంటి వద్దకే పెన్షన్ ఇచ్చే కార్యక్రమం సమర్థవంతంగా జరుగుతుందని ఉంగుటూరు మండల ఎంపీటీసీ ఛాంబర్ అధ్యక్షులు బండారు నాగరాజు అన్నారు. మంగళవారం ఉంగుటూరు మండలం నారాయణ పురంలో పెన్షన్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. వాలంటరీ తో పాటు ఆయన కూడా ఇంటింటికి వెళ్లి వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు ఇచ్చే పెన్షన్లను పరిశీలించారు. మండలంలో అన్ని గ్రామాల్లో పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు ఉంగుటూరు ఎంపీడీవో ఆంజనేయ తెలిపారు.

ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయంపై శ్రద్ధ చూపాలి

విశాలాంధ్ర-చాట్రాయి: ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని రసాయనాలు లేని ఆరోగ్యవంతమైన పంటలు పండించడం ద్వారా ప్రజలందరను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంచవచ్చని చాట్రాయి పంచాయతీ సర్పంచ్ దామెర ఉషా తెలిపారు. మంగళవారం చాట్రాయి రైతు భరోసా కేంద్రంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వచ్చినటువంటి నవధాన్యాల కిట్లను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన పూర్వీకులు రసాయనాలు లేకుండా సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేసి పంటలు పండించిన ఆహార పదార్థాలను తినడం వలన దీర్ఘకాలం ఆయురారోగ్యాలతో ఉండేవారని గుర్తు చేశారు. ఆధునిక వ్యవసాయ పద్ధతిలో పురుగు మందులు ఫెర్టిలైజర్లు అత్యధికంగా వాడకం వలన వాటిని తినడం వలన ప్రజల ఆరోగ్యం త్వరగా క్షీణిస్తుందని ఆయుష్షు తగ్గిపోతుందన్నారు. అందుకోసమే ప్రతి రైతు కనీసం ఒక అరఎకరా భూమి నైనా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సేంద్రియ ఎరువుల ద్వారా పండించి ఆహార పదార్థాలుగా తీసుకోవడం వలన మొత్తం కుటుంబాన్ని వారిని ఆరోగ్యంగా ఉంచిన వారు అవుతారన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం సిబ్బంది పాల్గొన్నారు.

రహదారి నియమాలు పాటించాలి

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : ఆటోలు నడిపే ప్రతి ఒక్కరు రహదారి నియమ నిబంధనలు తప్పక పాటించాలని ప్రమాదాలు జరగకుండా చూడాలని జగదాంబ ఆటో యూనియన్ అధ్యక్షులు దేవుడు శ్రీను సూచించారు. మంగళవారం జీలుగుమిల్లి పాత సినిమా హాలు వద్ద ఆటో యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. డ్రైవింగ్ లైసెన్సు ఆటో సంబంధించిన రికార్డులు తమ వద్ద జిరాక్స్ కాపీలు ఉంచుకోవాలని అన్నారు. రహదారిపై ట్రాఫిక్ నిబంధనలు పాటించి అంతరాయం లేకుండా చూడాలని తెలిపారు. ప్రభుత్వం అందించే వాహన మిత్ర పథకాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగదంబ ఆటో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ కేసు బోయిన సత్యనారాయణ, కార్యదర్శి నందికోలా డేవిడ్, సభ్యులు మేకల దుర్గారావు, దాసరి ఏసు, మేకల శ్రీను, పి.పుల్లారావు తదితర సభ్యులు పాల్గొన్నారు.

శ్రేష్ఠకు 21 మంది గురుకుల విద్యార్థులు

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్ : పెదతాడేపల్లిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు స్కీమ్ ఫర్ రెసిడెన్సియల్ ఎడ్యుకేషన్ ఎస్సీ స్టూడెంట్స్ ఇన్ హైస్కూల్ టార్గెటెడ్ ఏరియా (శ్రేష్ఠ)కు మొదటి విడతలో 21 మంది విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బి. రాజారావు తెలిపారు. మంగళవారం పాఠశాలలో శ్రేష్ఠకు ఎంపికైన విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజారావు మాట్లాడుతూ ఎస్సీ విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి ప్రవేటు పాఠశాలల్లో సీట్లు కల్పించి చదివించే నదుపాయం ఏర్పాటు చేయడం శ్రేష్ఠ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. డిపార్ట్మెంట్ ఆఫ్ సోషల్ జస్టిస్ ఎన్ పర్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రవేశ పరీక్షలో దేశవ్యాప్తంగా 3 వేల మందికి అవకాశం లభిస్తుందన్నారు. ఈ ప్రవేశ పరీక్షలో గురుకుల పాఠశాల నుంచి 75 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. సోమవారం జరిగిన మొదటి విడతలో 24 మంది విద్యార్థులు అర్హత సాధించడం అభినందనీయం అన్నారు. వీరికి ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, మహారాష్ట్ర, ఒరిస్సా, కేరళ, ఛత్తీస్గఢ్ తదితర రాష్ట్రాల్లోని ప్రవేటు పాఠశాలల్లో సీట్లు లభిస్తాయని తెలిపారు. అత్యంత ప్రతిభ ఘనపరచిన విద్యార్థులు ఉన్నత విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలు సాధించాలని ఆకాంక్షిం చారు. అనంతరం ప్రిన్సిపల్ రాజారావును విద్యార్థుల తల్లిదండ్రులు సత్కరించారు. సీట్లు సాధించిన విద్యార్థులను డిసిఓ ఎన్. భారతి, ప్రిన్సిపాల్ రాజారావు, వైస్ ప్రిన్సిపాల్ బి. ప్రతాప్, స్కూల్ కమిటీ చైర్మన్ ఆర్. శ్రీను, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది అభినందించారు.

తాతాజీ దాతృత్వం

మహిళలకు కుట్టు మిషన్ అందజేత

విశాలాంధ్ర - పాలకొల్లు: పాలకొల్లు మండలం వరిధనం గ్రామంలో వృత్తిరీత్యా టైలరింగ్ చేసుకునే ఓ ఒంటరి మహిళకు చేయూత అందించారు డిసి ఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ. ఆర్థిక ఇబ్బందులలో ఉన్న ఒక మహిళ కుట్టుమిషన్ ఇప్పించాలని కోరింది. మానవతా దృక్పథంతో ఆలోచించిన తాతాజీ మంగళవారం ఆమె స్వగృహంకు వెళ్లి, స్వయంగా కుట్టుమిషన్ అందించారు. ఈ సందర్భంగా యడ్ల తాతాజీ మాట్లాడుతూ పాలకొల్లు నియోజక వర్గంలో ఆర్థిక పరంగా ఇబ్బందుల్లో ఉన్న 40మంది మహిళలను గుర్తించి, త్వరలో వారికి కుట్టులో తగ్గిన శిక్షణ అందిస్తామని, ఉచితంగా కుట్టు మిషన్స్ ఏర్పాటు చేస్తానని తెలిపారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకుని కుటుంబాన్ని పోషించు కునే విధంగా వారి జీవితాన్ని బలోపేతం చేయడమే తన లక్ష్యమని యడ్ల తాతాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైసీపీ అధ్యక్షుడు వర్దనపు మోహన్, ఉపాధ్యక్షుడు పెచ్చెట్టి ఏడుకొండలు, కవురు ఆంజనేయులు, కవురు వెంకట హనుమంత్, తదితరులు పాల్గొన్నారు.

జై భారత్ క్షీరారామ ఆక్వారైతు సంఘ పోరాటం సత్ఫలితాలను ఇస్తోంది

విశాలాంధ్ర - పాలకొల్లు: జై భారత్ క్షీరారామ ఆక్వారైతు సంఘం ఆధ్వర్యంలో రొయ్య రైతుల గిట్టుబాటు ధర కోసం సమైక్యంగా చేస్తున్న పోరాటంలో మంచి ఫలితాలు వస్తున్నాయని సంఘ అధ్యక్షుడు గొట్టుముక్కల గాంధీ భగవాన్ తెలిపారు. మంగళవారం పాలకొల్లు ఆక్వా సంఘ కార్యాలయంలో గాంధీ భగవాన్ రాజు మీడియాతో మాట్లాడుతూ. గతంలో మాదిరిగా 10 కౌంట్ కాకుండా, ప్రతి 5 కౌంట్ కు ధర పెంచాలని కాకినాడలో ప్రాసెసింగ్ యూనిట్ నిర్వాహకుల సమావేశంలో నిర్ణయించడం శుభ పరిణామం అన్నారు. ఈనెల 5న హేచరీలు,11న ఫీడ్ యాజమాన్యంతో విజయ వాడలో అప్పదా సమావేశాలు ఏర్పాటు చేయడం, తమ పోరాటంలో విజయానికి తొలిమెట్టుగా భావించాలని అన్నారు.ఇంకా సమా వేశంలో ప్రధాన కార్యదర్శి బోనం చినబాబు, ఉపాధ్యక్షులు కోడి విజయ భాస్కర్ , కోశాధికారి బోనం రంగయ్య నాయుడు, జాయింట్ సెక్రటరీలు మేడిది జాన్ రాజు,మేకా ఫణీంద్ర పాల్గొన్నారు.

లోకమాన్య తిలక్ వర్ధంతి

విశాలాంధ్ర - తాళ్లపూడి : రాగోలపల్లి లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో మంగళవారం భారత జాతీయోద్యమ పిత తిలక్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది తిలక్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ప్రధానోపాధ్యాయుడు దున్నా దుర్గారావు మాట్లాడుతూ బాల గంగాధర తిలక్ బాల్యంలో చాలా చురుకైన విద్యార్థి అని, అన్యాయం ఎక్కడ జరిగినా సహించేవాడు కాదని, నిజాయితీ, ముక్కుసూటితనం ఎక్కువఅని, కళాశాలకు వెళ్లి ఆధునిక విద్యనభ్యసించిన తొలితరం యువకులలో ఈయన కూడా ఒకరన్నారు. గణితంలో మంచి ప్రావీణ్యత, ఎల్ ఎల్ బి పట్టా కూడా పొందారని తెలిపారు. హోమ్ రూల్ ఉద్యమాన్ని స్థాపించాదన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్అండ్‌బి రోడ్డుకు మరమ్మతులు

విశాలాంధ్ర - తాళ్లపూడి : బల్లిపాడులో ఆర్ అండ్ బి రోడ్ మరమ్మతులకు సర్పంచ్ చర్యలు చేపట్టారు. తాళ్ళపూడి మండలం లో ఛిద్రంగా మారిన ఆర్ అండ్ బి రోడ్ల విషయంలో ప్రజల ఇబ్బందులను తొలగించే తాత్కాలిక పరిష్కారాలు కోసం ఆయా గ్రామాల సర్పంచ్‌లు స్పందించాలని రాష్ట్ర హోమ్ శాఖా మంత్రి ఆదేశించడం తో బల్లిపాడు సర్పంచ్ వెంటనే స్పందించారు. బల్లిపాడు లో పాడైపోయిన, గోతులు పడ్డ ఆర్ అండ్ బి రోడ్ ను సుమారు 20 వేల రూపాయల వ్యయం తో గ్రామస్థుల సహకారంతో పనులు చేపట్టారు. వర్షాకాలం కావటంతో డ్రైన్ పనులు కూడా చేపట్టామని సర్పంచ్ ఎల్లిన శివరామకృష్ణ తెలిపారు.

భారతదేశ చిహ్నాలను అవమానించడం బాధించింది

విశాలాంధ్ర - జగ్గంపేట : జగ్గంపేట పట్టణంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జికి చిత్రీకరించిన భారతదేశ చిహ్నాలను అవమానించడం బాధ కలిగించింది, వాటిపై పెట్టిన ఫ్లెక్సీలను తొలగించాలని పెద్దాపురం పట్టణానికి చెందిన రాపాక వెంకట దుర్గాప్రసాద్ జగ్గంపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన సంధర్భంగా ఫ్లై ఓవర్ బ్రిడ్జికి అటు, ఇటు స్వాతంత్ర సమరయోధులు, జాతీయ నాయకులు, భారతీయ చిహ్నాల చిత్రాలను చిత్రీకరించారు. ఆ చిత్రీకరించిన చిత్రాలపై వివిధ రకాల ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి అవమానిస్తున్నారు. ఒక భారతీయుడిగా ఆ సంఘటన నాకు బాధ కలిగించింది అంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు.

సుబ్రహ్మణ్యం స్వామి గుడిలో సామాన్లు అపహరణ

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో వేంచేసియున్న పొలిమేర నాగ సుబ్రమణ్యం స్వామి వారి గుడిలో సోమవారం అర్ధరాత్రి సమయంలో తాళం వేసిన గదిని తీసి గదిలో ఉన్న సామాన్లు గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారని ఆలయ ధర్మకర్త సిరిదెళ్ల అబ్బులు గురువు తెలియజేశారు. మైకు, ఏమ్ప్లి వైరు, ప్రసాదం చేసుకునే రాగి పాత్రలు, వంట చేసుకునే సామాన్లు, స్వామివారి దుస్తులు, గుడికి సంబంధించిన సామాన్లన్నీ దొంగిలించడం జరిగిందన్నారు. ఈ దొంగిలించబడ్డ వస్తువుల విలువ సుమారు 60 వేల రూపాయలు ఉంటుందని అబ్బులు గురువు అన్నారు. ఇదివరకు రెండు మూడు సార్లు ఈ గుడిలో ఉన్న సామాన్లు దొంగలు అపహరించుకు పోయారని గ్రామ సర్పంచ్ అడబాల ఆంజనేయులు, గ్రామస్తులు తెలిపారు. వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

టిడిపి ప్రయత్నాలను తిప్పి కొట్టండి

విశాలాంధ్ర -అనపర్తి : దొంగ ఓట్లను చేర్పించే టిడిపి ప్రయత్నాలను తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో నియోజకవర్గం పోలింగ్ బూత్‌ల ఇన్‌చార్జి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన నియోజకవర్గస్థాయి పోలింగ్ బూత్ ఇన్‌చార్జిల సమావేశంలో ఎమ్మెల్యే సత్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం ఓటర్ల జాబితా సవరణ కీలకమైనదని, వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించాలనే వక్రబుద్ధితో తెలుగుదేశం పార్టీ దొంగ ఓట్లను చేర్చే ప్రయత్నాలు మొదలు పెట్టిందన్నారు. దీనిని వైఎస్ఆర్‌సిపి తరపున ఏర్పాటు చేసిన బూత్ ఏజెంట్లు తిప్పి కొట్టాలని అన్నారు. .వైసిపి నియోజకవర్గ పోలింగ్ బూత్ కమిటీల ఇన్‌చార్జి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో ప్రభుత్వ అధికారులైన బిఎల్‌ఓ లతో పాటు పార్టీ తరపున ఏర్పాటు చేసుకున్న బి.ఎల్.ఎ వ్యవస్థ ఎలా పని చేయాలి, ఓటర్ జాబితా సవరణలో అనుసరించే విధానాల పై సూచనలు చేశారు.

నెఫ్రోప్లస్ ఆధ్వర్యంలో డయాలసిస్, కిడ్నీ కేర్ పై అవగాహన

విశాలాంధ్ర- రాజమండ్రి: డయాలసిస్ రోగుల రోజువారీ జీవితంపై ప్రభావం చూపే అంశాలపై నెఫ్రోప్లస్ ఆధ్వర్యంలో 'ఆషాయెయిన్' అనే పేరుతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నెఫ్రోప్లస్ సహ వ్యవస్థాపకుడు కమల్ డి షా మాట్లాడుతూ ఈ ఒక్క రోజు నిడివి గల ఎడ్యుటైన్‌మెంట్ ఈవెంట్ కి హాజరైన వారికి అద్భుతమైన లెర్నింగ్ గ్రౌండ్‌గా నిలిచిందన్నారు. దీనిలో 130 మంది రోగులు, వారి సంరక్షకులు పాల్గొన్నారని తెలిపారు. రోగులు తమ తోటి వారితో కనెక్ట్ అవ్వడానికి ఉపయోగించుకున్నారని చెప్పారు. ఆషాయెయిన్ విద్యా కార్యక్రమం మాత్రమే కాదు, డయాలసిస్ రోగులకు ఇది ఒక అద్భుత అవకాశం అన్నారు. రోగనిర్ధారణ తర్వాత కూడా సంపూర్ణమైన, చక్కటి జీవితాన్ని గడపడం సాధ్యమవుతుందన్నారు. ఆషాయెయిన్ ద్వారా డయాలసిస్, మూత్రపిండ సమస్యలతో బాధపడుతున్న రోగులకు కొత్త జీవన ప్రమాణాలను నెలకొల్పాలని ఆశిస్తున్నామన్నారు. డయాలసిస్ రోగుల జీవితాల్లో వెలుగునిచ్చేందుకు వైద్యులు బీఎస్ఆర్ రమేష్, కే సంజీవరావు వంటి నెఫ్రాలజీ రంగానికి చెందిన విశిష్ట నిపుణులు ప్యానెల్‌కు ఆహ్వానించబడ్డారన్నారు.

ఎమ్మెల్యే భవానీని విమర్శించే అర్హత వైసీపీ నేతలకు లేదు



విశాలాంధ్ర బ్యూరో - రాజమహేంద్రవరం : రాజమహేంద్రవరంలో మహిళలు గర్జిస్తున్నారు.. ఒక పార్టీ పై మరోపార్టీ విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకుంటున్నారు. పగ లంతా ఫ్యాన్ కింద కూర్చుని... రాత్రి సమయాల్లో సైకిల్ ఎక్కుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోని కొంతమంది మహిళలు లేడి కట్టప్పలని తెలుగుదేశం పార్టీ రాజమండ్రి పార్లమెంట్ మహిళ కమిటీ అధ్యక్షురాలు మాలే విజయలక్ష్మి, రాష్ట్ర అంగన్ వాడీ కమిటీ అధికార ప్రతినిధి కప్పల వెలుగు కుమారి మండిపడ్డారు. వైకాపా మహిళలు ఇటీవల నిర్వహించిన ఒక మీడియా సమావేశంలో రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ శ్రీనివాస్‌పై చేసిన వ్యాఖ్యలను మంగళవారం మీడియా సమావేశంలో వారు తీవ్రంగా ఖండించారు. 2019 ఎన్నికల్లో ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించిన నగర ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, ఆమెను ఓడించేందుకు ప్రయత్నిం చిన వైకాపా వారికి మధ్యలో ఎందుకు అంత ఉలిక్కిపడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే భవానీ లేవనెత్తిన ప్రశ్నకు సోషల్ మీడియాలో అసభ్యంగా పోస్టింగ్‌లు పెట్టిన సమయంలోను, సోషల్ మీడియాలో పెట్టిన పోస్టింగ్‌ల విషయమై చర్యలు తీసుకోవాలని దిశ పోలీసు స్టేషన్‌లో కేసు పెడితే అప్పుడు ఎందుకు స్పందించ లేదని ప్రశ్నించారు. మీడియా సమావేశంలో రాజమండ్రి పార్లమెంట్ మహిళ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి మీసాల నాగమణి, నగర మహిళ కమిటీ ప్రధాన కార్యదర్శి కానేటి కృపామణి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో విజయవంతంగా జగనన్న సురక్ష

కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర-ఏలూరు: అర్హులైన ఏ ఒక్కరూ ప్రభుత్వ పథకాలు అందకుండా ఉండకూడదన్న మహోన్నత లక్ష్యంతో జూలై 1 న నుంచి నిర్వహించిన 'జగనన్న సురక్షా' కార్యక్రమానికి మంచి స్పందన లభించిందని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు.వివిధ పాఠశాలు, కాలేజీల ప్రారంభం, అడ్మిషన్ల నేపథ్యంలో రాష్ట్రంలో విద్యార్థులు ఎవరూ ఇబ్బందులు పడకూడదని సురక్షా శిబిరాల్లోనే వివిధ ధృవీకరణ పత్రాలను కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. వివిధ శాఖలు జారీ చేసే 11 రకాల ధృవీకరణ పత్రాలను ఎటువంటి యూజర్ ఛార్జీలు లేకుండా అక్కడికక్కడే ప్రజలకు అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం ప్రారంభమైన మొదటి రోజు నుంచే ప్రజల దగ్గర నుంచి విశేషమైన స్పందన లభించిందన్నారు.ఏలూరు జిల్లాలోనీ 605 సచివాలయములందు 10671 మంది వాలంటీర్లు జగనన్న సురక్ష కార్యక్రమములో పాల్గొని 6,92,365 కుటుంబములకు 6,18,317 కుటుంబములని సందర్శించి, ప్రతి ఒక్కరి ఇంటికి ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న 11 రకాల సర్వీసులను వారికి వివరించి, వారి నుండి 4,10,287 అర్జీలను స్వీకరించి, 3,89,387 సర్వీస్ సేవలు నేటివరకు అందజేసినట్టు తెలిపారు.

దొంగల్ని పట్టించిన ఫోన్

ఇరువురి అరెస్టు

- ఐదు లక్షల విలువ చేసే సొత్తు రికవరీ

విశాలాంధ్ర - రాజానగరం : గత నెలలో తాళం వేసి ఉన్న ఇంటికి కన్నం వేసిన ఇద్దరు వ్యక్తుల్ని వారు దొంగిలించిన ఫోనే పట్టించింది. రాజానగరం పోలీసు స్టేషన్ పరిధిలోని కొంతమూరు గ్రామంలో తాళాలు వేసి ఉన్న ఇంటిలో దొంగతనం చేసిన ఇద్దరు వ్యక్తులను రాజానగరం పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు.ఇందుకు సంబంధించి రాజానగరం పోలీస్ స్టేషన్లో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశం లో సిఐ పి.కాశీ విశ్వనాథం మాట్లాడుతూ కోంతమూరు గ్రామానికి చెందిన అత్తిలి సత్యనారాయణ తన ఇంటికి తాళాలు వేసి కుటుంబ సభ్యులతో కలిసి గత నెల 20వ తేదీన కర్ణాటక కు వెళ్లాడన్నారు.తిరిగి 24వ తేదీన ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి ప్రధాన గుమ్మానికి,గ్రిల్ కి వేసిన తాళాలు పగలగుట్టి ఉన్నట్లు గమనించారన్నారు. దీంతో లోపలికి వెళ్లి చూడగా లోపల బీరువా తలుపులు తీసి ఉన్నాయన్నారు.బీరువా లాకర్లో ఉన్న 134 గ్రాముల బంగారం వస్తువులు,1476 గ్రాముల వెండి వస్తువులు, ఒక సెల్ ఫోన్ దొంగతనానికి గురైనట్లు గుర్తించారన్నారు. దీంతో బాధితులు రాజానగరం స్టేషన్లో గత నెల 24న ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టినట్లు చెప్పారు. బాధితుడి ఇంట్లో చోరికి గురైన ఫోన్లో నిందితుల్లో ఒకరు తన సిమ్ వేసి వాడినట్లు గుర్తించారు. దీంతో అనుమానం ఉన్న ఇద్దరు వ్యక్తుల్ని అదుపులోకి తీసుకొని విచారించడంతో అసలు నిజాలు బయటకు వచ్చాయన్నారు. దొంగతనానికి గురైన బంగారం, వెండి వస్తువులు, సెల్ ఫోన్ మొత్తం స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.వీటి విలువ రూ.5,10,320 ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ వై.సుధాకర్,స్టేషన్ సిబ్బంది, పాల్గొన్నారు.

ట్రాన్స్ జెండర్ల హక్కుల న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : మంగళవారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె. ప్రత్యూష కుమారి క్వారీ మార్కెట్ సమీపంలో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో న్యాయమూర్తి ప్రత్యూష కుమారి మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్లకు భారత రాజ్యాంగం ద్వారా గౌరవ సుప్రీం కోర్టు వారి ఆదేశాల ద్వారా వారికి అందించబడిన హక్కుల గురించి వివరించారు. వారి పట్ల ఎవ్వరూ వివక్ష చూపరాదన్నారు. స్త్రీ పురుషులకు సమంగా వారికి అన్ని హక్కులు ఉన్నాయని తెలిపారు. వారి హక్కులను వినియోగించుకుని అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో దిశా పోలీస్ స్టేషన్ డీ.ఎస్.పి. కె. తిరుమల రావు మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్లు స్త్రీ పురుషులతో సమానంగా అన్ని రంగాలలో అభ్యున్నతి సాధించాలన్నారు. అనంతరం ట్రాన్స్ జెండర్ల కోసం ఏర్పాటు చేసిన ఉచిత హెల్ప్ లైన్ నంబర్ 1091 పోస్టర్ ను ఆవిష్కరించారు. ట్రాన్స్ జెండర్లు ఈ హెల్ప్ లైన్ సేవలను వినియోగించుకోవాలని న్యాయమూర్తి అన్నారు.

అవయవదానంపై అవగాహన సదస్సులు

విశాలాంధ్ర - కరప : కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆగస్టు మూడవ తేదీని అవయవ దాన దినోత్సవంగా జరుపుకోవాలని సర్క్యులర్ జారీ చేయడం జరిగిందని ఎంపీడీవో కే అప్పారావు తెలిపారు. ఆజాతిక అమృత మహోత్సవంలో భాగంగా అవయవదానంపై ప్రజలలో అవేర్నెస్ కల్పించాలని, దీనిపై ఈ నెల మూడో తేదీన పంచాయతీ కార్యదర్శులతో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి మండల గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని కోరినట్టు ఎంపీడీవో తెలిపారు.

పశువుల దాణా పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ చిర్ల

విశాలాంధ్ర - రావులపాలెం : రావులపాలెం మండలం ఊబలంక గ్రామ శివారు తోకలంకలో గోదావరి వరదల వలన పశుగ్రాసం మునిగి నష్టపోయిన పాడిరైతులకు ప్రభుత్వం అందచేసిన 5 టన్నుల పశువుల దాణా(టిఎంఆర్)ను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆలమూరు మండలం మూలస్థానం గ్రామంలో రైతులకు పంపిణీ చేశారు. అనంతరం చిర్ల మాట్లాడుతూ బడుగువానిలంక గ్రామ లంక పాడి రైతులకు కూడా 5 టన్నుల పశువుల దాణా రావడం జరిగింది అని దానిని కూడా రైతులకు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మూలస్థానం విచ్చేసిన చిర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలను సందర్శించి అక్కడ విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని రుచిచూసి పరిశీలించారు. అనంతరం పాఠశాలలోని డిజిటల్ క్లాస్ రూమ్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, చెముడులంక సర్పంచ్ తమ్మన శ్రీను, వైసీపీ నాయకులు, ఎంపీడీఓ జి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వాడి వేడిగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: ఉండ్రాజవరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీపీ పాలాటి యల్లారీశ్వరి అధ్యక్షతన ఆద్యంతం రసాభాసగా జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మండల అధికారులు వారి వారి శాఖలలో నిర్వహిస్తున్న ప్రగతిని చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులకు, ఎంపీటీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వకుండా, ప్రోటోకాల్ పాటించకుండా అధికారులు అవమాన పరుస్తున్నారని కే సావరం సర్పంచ్ నార్ని రామకృష్ణ, తాడిపర్రు సర్పంచ్ కరుటూరి నరేంద్రబాబు లు ముక్తకంఠంతో ఎంపీడీవోకు ఫిర్యాదు చేశారు. ప్రతి సమావేశంలోనూ ఇదే విషయమై పలుమార్లు అడిగినా అధికారులు లెక్కచేయడంలేదన్నారు. సమావేశానికి మండల స్థాయి అధికారులు కాకుండా, కింది స్థాయి అధికారులు హాజరు కావడంతో వారు సమస్యల పట్ల అవగాహన ఉండకపోవడంతో, పరిష్కారం చూపలేకపోతున్నారన్నారు. దీనిపై ఆర్ అండ్ బి ప్రతినిధి వివరణ ఇస్తూ ఏఈ మినిస్టర్ ప్రోగ్రాం లో ఉండడంతో హాజరుకాలేక పోయారన్నారు. చివటం ఎంపిటిసి వేముల వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ ఓ టి ఎస్ పథకంలో తాను గ్రామం నుండి ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున 12 మందిచే కట్టించగా దానికి సంబంధించిన బాండ్లు ఇంతవరకు అందజేయలేదన్నారు.

మానవత సంస్థకు జనార్ధన్ లక్ష వితరణ

విశాలాంధ్ర - తాళ్లపూడి : తాళ్లపూడి మండలంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా నిర్వహించబడుతున్న సేవా కార్యక్రమాల నిమిత్తం మానవత సేవా సంస్థ గౌరవ చైర్మన్ సింహాద్రి జనార్ధన్ లక్ష రూపాయలను వితరణగా అందజేసారని సంస్థ తెలిపింది. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలిపారు.